RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి70 పేజీలు 04 ఆదివారం 24 ఆగస్టు 2025



## వందేళ్ల ప్రణాళికతో హైడ్రా ముందుకు..

మన సాక్షి గొంతుక డెస్క్ హైడ్రాపై ప్రజలకు మరింత క్లారిటీ రావాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. వందేళ్ల ప్రణాళికతో హైడ్రా ముందుకు వెళ్తోందని అన్నారు.ప్రస్తుతం ఆరు చెరువులను అభివృద్ధి చేస్తున్నామని, హైడ్రా.. ఒకటి, రెండేళ్లకు పరిమితం కాదని చెప్పారు. సిఎస్ఆర్ పేరుతో చెరువులను ఆక్రమించుకోవడానికి ప్రయత్నించారని మండిపడ్డారు. సాంకేతిక ఆధారాలతో చెరువులను ఎఫ్ టిఎల్ మార్కు చేస్తున్నామని తెలియజేశారు. చెరువుల వద్ద భూముల ధరలు కోట్లు పలుకుతున్నాయని, చెరువులతో పాటు నాలాలను నోటిఫై చేస్తున్నామని కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు.



## స్థానికంపై సెర్చ్ కమిటీ

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై పార్టీపరంగా సెర్చ్ కమిటీ ఏర్పాటు చేయాలని టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) నిర్ణయించింది. ఆ మేరకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రులు ఉత్తమ్కుమార్రెడ్డి, దనసరి అనసూయ సీతక్క, పొన్నం ప్రభాకర్ను సభ్యులుగా నియమించారు. ఈనెల 28వ తేదీలోపు ఈ కమిటీ నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.




## టిక్‌టాక్‌పై నిషేధం కొనసాగింపు

మన సాక్షి గొంతుక డెస్క్ టిక్‌టాక్ ఇంకా నిషేధంలోనే ఉందని ప్రభుత్వ వర్గాలు శనివారం ధ్రువీకరించాయి. టిక్‌టాక్‌పై విధించిన నిషేధం ఇంకా కొనసాగుతున్నదని, దానిని తాము యాక్సెస్ చేయగలుగుతున్నామంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని, అవి ప్రజలను తప్పుదారి పట్టించేలా ఉన్నాయని స్పష్టం చేశాయి.టిక్‌టాక్ వెబ్‌సైట్ కొందరు యూజర్లకు యాక్సెస్ అవుతున్నప్పటికీ లాగిన్ కావడం, వీడియోలను అప్‌లోడ్ చేయడం, వీక్షించడం కుదరడం లేదు. 2020లో గల్వాన్ ఘర్షణ తర్వాత భారత ప్రభుత్వం టిక్‌టాక్ సహా పలు చైనా యాప్‌లను నిషేధించింది.



## బిఆర్ఎస్ లోనే ఉన్నా: బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి


మన సాక్షి గొంతుక డెస్క్ తాను పార్టీ మారలేదని, బీఆర్ఎసలోనే కొనసాగుతున్నానని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం మాత్రమే సీఎం రేవంత్‌రెడ్డిని కలిశానని చెప్పారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. స్పీకర్‌ను కలిసి నోటీసులు తీసుకుంటానని, ఆయన నిర్దేశించిన సమయంలోపు న్యాయనిపుణులను సంప్రదించి సమాధానం ఇస్తానన్నారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు మినహా ఇటు కాంగ్రెస్ కార్యక్రమాల్లో గానీ, అటు బీఆర్ఎస్ కార్యక్రమాల్లో గానీ ఆయన పాల్గొనడంలేదు. కాంగ్రెస్ నేతలు తన ఫొటోలను తన అనుమతి లేకుండా ఫ్లెక్సీల్లో వాడుతున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు.



## యూరియాపై ఆందోళన వద్దు

మన సాక్షి గొంతుక డెస్క్ యూరియా విషయంలో రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు అన్నారురాష్ట్రంలో ప్రస్తుతం 42 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ఆగస్టు చివరి వరకు 37,877 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చే అవకాశం ఉందని చెప్పారు. యూరియా సరఫరా పెంచేందుకు కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు

## ఆదాయం తగ్గి.. అప్పులు పెరిగే..!




మన సాక్షి గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై సోషల్ మీడియా వేదికగా ఆందోళన వ్యక్తం చేశారు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి..రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఎక్స్ లో స్పందించిన ఆయన.. ఆదాయాలు తగ్గిపోయి, అప్పులు పెరగటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. కాగ్ నివేదికలపై ఎక్స్ లో ట్వీట్ చేశారు జగన్.. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు భారీగా తగ్గి, అప్పులు పెరిగి పోతున్నాయి.. కూటమి ప్రభుత్వ విధానాలతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2019-24 మధ్య మా ప్రభుత్వంపై టీడీపీ, జనసేన పార్టీలు పదేపదే అబద్దాలు చెప్పాయి. రాష్ట్రంలో ఆదాయ వృద్ధి తగ్గిందనీ, అభివృద్ధి అనేదే లేదని తప్పుడు ప్రచారం చేశాయి. తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామంటూ కూటమి నేతలు నమ్మబలికారు. కానీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఆదాయాలు భారీగా తగ్గాయని పేర్కొన్నారు జగన్..

## 'వోట్ చోరీ'పై ప్రజల్లోకి కాంగ్రెస్




మన సాక్షి గొంతుక డెస్క్ 'వోట్ చోరీ' అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని టీపీసీసీ నిర్ణయించింది. ఈ మేరకు నేటి సభలో 'వోట్ చోరీ' ప్రచార లోగోను సీఎం రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ తదితరులు ఆవిష్కరించారు. 'వోట్ చోరీ' అంశంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గ్రామాల్లో, పట్టణాల్లో దీనిపై ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని కాంగ్రెస్ పెద్దలు పేర్కొన్నారు.

మన సాక్షి
గొంతుక
ఆదివారం 24 ఆగస్టు 2025



## ఆంజనేయ ఆలయంలో మహిళల 108 సార్ల
# హనుమాన్ చాలీసా పారాయణం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో గల శ్రీ వీర ఆంజనేయ ఆలయంలో శనివారం అమావాస్య సందర్భంగా కిరాణా అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం 200 మంది మహిళలు 108 సార్ల హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. జై హనుమాన్, జైశ్రీరామ్ నామస్మరణతో ఆలయం దద్దరిల్లింది.

## సహస్రను చంపిన వాడికి
## మరణశిక్ష విధించాలి.. సహస్ర తండ్రి...




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 23 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సహస్ర హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు జువైనల్ హోమ్ కు తరలించిన విషయం తెలిసినదే. ఈ సందర్భంగా సహస్ర తండ్రి మీడియాతో మాట్లాడుతూ నా బిడ్డను చంపిన వాడికి భూమి మీద బతికే హక్కు లేదని అలాంటి క్రిమినల్స్ వదిలేస్తే నాలాంటి తండ్రులు ఎంతోమందినీ ఈ క్రిమినల్ ఏడిపిస్తాడని దయచేసి ప్రభుత్వం మాకు న్యాయం చేయాలని చట్టం పోలీసులు అతని బాలుడిగా పరిగణించవద్దని చట్టపరంగా అతనికి మరణశిక్ష వేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నా బిడ్డను చంపిన తర్వాత మామధ్య ఉంటూ నా కొడుకుని ఏడవకు ఏడవకు అంటూ ఓదార్చిన దుర్మార్గుడని నా ఇంట్లో దొంగతనం చేసిన తర్వాత డబ్బులు తీసుకెళ్లి తన ఇంట్లో పెట్టిన విషయం తన తల్లిదండ్రులకు తెలుసని కాబట్టి నిందితుడితో పాటు తల్లిదండ్రులను కూడా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేను ఉదయం వెళ్లి రాత్రి వరకు తిరిగి వస్తానని నా భార్య కూడా డ్యూటీ చేస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. నా కొడుకుతో స్నేహం చేస్తూ నా బిడ్డను పొట్టన పెట్టుకున్నాడని అటువంటి దుర్మార్గులను చట్టపరంగా శిక్షించాలని ఆయన కోరారు.




# పీ హెచ్ డి పట్టా పొందిన వారికి
# శివాజీ యూత్ తరఫున సన్మానం

ఆగస్టు 23 మన సాక్షి గొంతుకఆత్మకూర్ (ఎం)మండల కేంద్ర నివాసులైన ప్రభుత్వ ఉపాధ్యాయులు మజ్జిగ లక్ష్మణ్ ప్రభుత్వ పాలనా శాస్త్రం, జెట్ట రవీందర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పి హెచ్ డి పట్టా పొందిన సందర్భంగా వారిద్దరికీ శివాజీ యువజన మండలి తరఫున సన్మానం చేయడం జరిగింది,ఈ సందర్భంగా యువజన మండలి అధ్యక్షులు మాట్లాడుతూ యువత వీరిని ఆదర్శంగా తీసుకోవాలి అని కోరారు,ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్,ప్రధాన కార్యదర్శి తొండల అనిల్,యువజన మండలి సభ్యులు దిగోజు శ్రీను,సాధు కార్తీక్,కోరే మహేష్,పంజాల వివేకానంద,పంజాల రాజు,లోడి మహేష్,ఎండీ యూనుస్,లోడి ప్రదీప్,కోరే ప్రశాంత్,ప్రమోద్,లోకేష్, తదితరులు పాల్గొన్నారు,

## పలు సమస్యలపై ఎమ్మార్వోకి వినతిపత్రం
## అందజేసిన మండల బిజెపి నాయకులు.



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో ముఖ్యంగా మండలంలో పలు గ్రామాలలో అనేక రోడ్డు సమస్యలపై,అలాగే చింతకాని మండలానికి ప్రత్యేక అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని, తిమ్మినేనిపాలెంలో మంచినీటి సమస్య పరిష్కరించాలని,గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని,సైడ్ కాలువలు పూడికలు తక్షణమే పరిష్కరించి ఉన్నత అధికారులు, కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లి చింతకాని మండలంలో సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమనీకి ముఖ్య అతిథులుగా మేకల నాగేంద్ర హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రబారి మందడపు సుబ్బారావు,కన్వీనర్ మద్దినేని వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శిలు ఇమ్మడి సత్యనారాయణ,గోదా మంగయ్య, నాయకులు అనగానే రామారావు,చెన్నూరి నాగచారి, ఉపాధ్యక్షులు మెట్టెల హేమంత్, కొండా వెంకన,బక్కా సత్యమూర్తి, యువమోర్చ అధ్యక్షులు సత్తెనపల్లి గోపి,పులి ప్రవీణ్ పలుశాఖ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏడు బ్లేడ్లను మింగిన
# మానసిక రోగి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 23 హైదరాబాద్ మౌలాలి ప్రాంతానికి చెందిన మానసిక రోగి రియాజుద్దీన్ పాషా ఈనెల 16వ తేదీన 7 బ్లేడ్లను మింగాడు. ఆ తర్వాత కడుపు నొప్పితో బాధపడుతున్న అతనినీ స్థానిక హాస్పిటల్ లో చూయించినప్పటికీ కడుపునొప్పి తగ్గకపోవడంతో విషయం తెలియని కుటుంబ సభ్యులు గాంధీ ఆసుపత్రిలో చేర్పించారు. గాంధీ వైద్యుడు సునీల్ కుమార్ సూచనతో ఎక్స్ రే తీయడంతో కడుపులో ఏడు బ్లేడ్లు కనిపించాయి. సర్జరీ చేసి బ్లేడ్లు బయటికి తీస్తే ప్రాణాపాయం అని భావించిన డాక్టర్ సునీల్ కుమార్ కొన్ని రోజులు అతనికి అన్నం ఇవ్వడం మానేసి ఫ్లూయిడ్స్ మరియు పండ్ల రసాలతో చికిత్స ప్రారంభించిన అనంతరం మలద్వారం ద్వారా ఏడు బ్లేడ్లు బయటికి వచ్చేలా చేశారు. ఈ కేసులు ఎలాంటి ప్రమాదం జరగలేదని పేషెంట్ ఆరోగ్యంగా ఉన్నాడని వైద్యుడు డాక్టర్ సునీల్ కుమార్ మీడియా కి తెలిపారు.

## సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడి గా
# ధనంజయ నాయుడు ఎన్నిక..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 23 హైదరాబాద్ గాజుల రామారం లో జరిగిన సిపిఐ నాలుగవ రాష్ట్ర మహాసభల్లో సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల కు చెందిన ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడి గా ఎన్నికయ్యారు. హుజూర్నగర్ కు చెందిన ధనుంజయ నాయుడు 1980 సంవత్సరంలో సిపిఐ అనుబంధ ఏఐఎస్ఎఫ్ లో 25 పైసల సభ్యత్వంతో విద్యార్థి సంఘంలో చేరారు. ఆ తరువాత కాలములో సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల లో పనిచేస్తూ నాట్యాచార్యుడిగా, ఈ ప్రాంతంలోని అనేకమంది కి నాట్యాబ్యాస%శీ%లో శిక్షణ ఇస్తూ ప్రజానాట్యమండలి హుజూర్నగర్ పట్టణ కార్యదర్శిగా ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ గా ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సుమారు 15 సంవత్సరాలు పనిచేసే ఆ తర్వాత మిర్యాలగూడ లో పట్టణ సిపిఐ బాధ్యులుగా ఉంటూ హుజూర్నగర్ నియోజకవర్గం గా ఏర్పడగానే నేరేడుచర్ల ప్రాంతంలో పార్టీ ఆదేశాల ప్రకారం ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీ నిర్మాణం కోసం వచ్చి నేరేడుచర్ల లోనే స్థిరపడి నేరేడుచర్ల పాలకీడు మఠంపల్లి పెన్ పహాడ్ మండలాల సిపిఐ పార్టీ నిర్మాణ బాధ్యుడిగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ గత సంవత్సరం హైదరాబాదులో జరిగిన బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నికయ్యారు. ఈనెల 20 నుంచి 22 వరకు జరిగిన సిపిఐ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ధనుంజయ నాయుడు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో సిపిఐ పార్టీ కి మళ్లీ పూర్వ వైభవం వస్తుందని శాసనసభలో ఒక ఎమ్మెల్యే శాసనమండలిలో ఒక ఎమ్మెల్సీని అలాగే సింగరేణి ఎన్నికల్లో గెలుపు మరియు ప్రెస్ అకాడమీ చైర్మన్ పదవి సిపిఐ పరం అయ్యాయని భవిష్యత్తులో కూడా మరిన్ని పదవులు వచ్చే అవకాశాలు ఉన్నందున సిపిఐ తో పాటు ఇతర వామ పక్షాల్లో పని చేసిన కమ్యూనిస్టు అభిమానులు, తిరిగి మళ్లీ ఎర్ర జండా గూటికి చేరుతున్నారని సిపిఐ పార్టీ 100 వార్షికోత్సవాలు జరుగుతున్న ఈ నేపథ్యంలో తనకు రాష్ట్ర కమిటీ లో స్థానం లభించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూనా ఎన్నిక సహకరించిన సిపిఐ జాతీయ నాయకులు పల్లా వెంకటరెడ్డి కి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ కు సూర్యాపేట జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు




## ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు
# ఆరోగ్యంగా ఉండాలని
### ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి : మంచిర్యాల జిల్లామంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు శాస్త్ర చికిత్స అనంతరం ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవ చేయడానికి మంచిర్యాల వస్తున్న సందర్భంగా వారు పూర్తి ఆయురారోగ్యాలతోనే ఉండాలని కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల పట్టణ నాయకులు విశ్వనాథ ఆలయంలో, వెంకటేశ్వర స్వామి, వాసవి మాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి శివాలయంలో అభిషేకం నిర్వహించారు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యంగా ఉండి మంచిర్యాల ప్రజలకు సేవ చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నశంకర్‌పల్లి శ్రీ రాజరాజేశ్వరాలయంలో
# భక్తుల ప్రత్యేక పూజలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి ఆరవ వార్డు చిన్న శంకర్‌పల్లిలో గల పురాతన మహిమగల శ్రీ రాజరాజేశ్వరాలయంలో అమావాస్యను పురస్కరించుకుని శనివారం భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. భజన మండలి సభ్యులచే భజనలు జరిగాయి. ఓం నమ:శ్శివాయ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తుడు దండు మోహన్ దంపతులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ నిర్వాహకులు అన్నదాన దాతను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్, అరుణోదయ క్లబ్ అధ్యక్షుడు పాండురంగారెడ్డి, మాజీ వార్డు సభ్యుడు కృష్ణారెడ్డి, కమిటీ సభ్యులు ఉన్నారు.

## దుర్గా మాత అమ్మవారికి
# 108 నైవేద్యాలు



మన సాక్షి గొంతుక కోరుట్ల ఆగస్టు 23:- జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లోని ఝాన్సీ రోడ్ లో గల గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా 108 నైవేద్యాలు అమ్మవారికి సమర్పించారు.ఇట్టి కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ చివరి శ్రావణమాసం శుక్రవారం రోజున మహిళలకు అతి పవిత్రమైన రోజు కాబట్టి మహిళలందరూ 108 నైవేద్యాలను అమ్మవారికి సమర్పించి, వారి కోరికలను తీర్చమని వేడుకున్నారు. శ్రావణమాసం మహిళలకు అతి పవిత్రమైన మాసంగా పిలవబడుతుందని, అందులో భాగంగానే శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం నిర్వహించారని తెలిపారు.ప్రతి శ్రావణమాసంలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి నోములను నోచుకోవడం ఆనవాయితీగా వస్తుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అడువాల ప్రభాకర్, గజ్జల శంకర్, గాజుల రమేష్, చింతకింది సత్యనారాయణ, కరెంటు విజయ్, ముల్క గంగాధర్, కార్తీక్, అర్చకులు శివ, అధిక సంఖ్యలో మహిళా భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గోమాత పూజ నిర్వహించిన శాసనసభ్యులు
## డా.పాల్వాయి హరీష్ బాబు దంపతులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి: సిర్పూర్ కాగజ్ నగర్ ఆగస్టు 23.కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో గోవుల పండుగైన పొలాల అమావాస్య సందర్భంగా ఎమ్మెల్యే ఇంట్లో ఉండే రాణి అనే ఆవుకు పూజలు నిర్వహించి, ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు దంపతులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పొలాల అమావాస్య, రైతుల పండుగ, పశువుల పండుగ అని అన్నారు. రైతులు, పశువుల మధ్య ఉండే ప్రత్యేక అనుబంధాన్ని గుర్తు చేసుకునే గొప్ప పండుగని అభివర్ణించారు.సిర్పూర్ నియోజకవర్గంలోని రైతు సోదర సోదరీమణులకు పొలాల అమావాస్య శుభాకాంక్షలు తెలియజేశారు.

## కల్యాణ లక్ష్మీ షాధి ముబారక్ చెక్కులు పంపిణీ
## చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్



మన సాక్షి గొంతుక మెట్పల్లి ఆగస్టు 23 :మెట్‌పల్లి లోని విధిత్ రెడ్డి గార్డెన్స్ లో మెట్‌పల్లి పట్టణ మరియు మెట్‌పల్లి మండలానికి చెందిన 1,30,15,080/- ఒక కోటి ముప్పై లక్షల పదిహేను వేళ ఎనభై రూపాయల విలువగల 130 కల్యాణ లక్ష్మి మరియు షాధి ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరి ష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు... కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ప్రగతి కుంటు పడిందన్నారు. కరోనా కష్ట కాలం లోనూ పింఛన్లు అందించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను విస్మరించి, కల్లబొల్లి మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్క హామీని సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చలేదన్నారు.ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం పోయిందన్నారు.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ ను ఆదరించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి



మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని/// రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో శుక్రవారం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీప్ అడ్మిన్.ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజిన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్ సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గతం లో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తు లో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదలైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాలఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్ధతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలి.గతం లో నమోదైన పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు పారదర్శకంగా నిర్వహించి వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ చేస్తే నేరాల నియంత్రణ, ప్రజల తో మంచి సత్సంబంధాలు పెరుగుతాయి. ప్రాపర్టీ కేసులలో రికవరీ శాతం పెరగాలి. ఎవరైతే మరల మరల దొంగతనాలకు పాల్పడడం, నకిలీ విత్తనాలు అక్రమ రవాణా, సరఫరా, రాబరీ, డెకైట్, గంజాయి ఇతర నేరాలకు పాల్పడిన వారిపై గ్యాంగ్ ఫైల్స్ ఓపెన్ చేయాలిలి రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్ విభాగంతో కల్సి పనిచేయాలని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘన కాంటాక్ట్, నాన్ కాంటాక్ట్ చాలన్స్ విధించాలని సూచించారు.ప్రస్తుతం సైబర్ క్రైమ్స్ అనేది ఒక పెద్ద సమస్య. సైబర్ క్రైమ్స్ పై శ్రద్ధ పెట్టాలి. ప్రజలు అవగాహన పరుస్తూ పోలీస్ అధికారులు సైబర్ క్రైమ్స్ పై అవగాహన ఉండి నేరాల నివారణకు, దర్యాప్తు కు సిద్ధంగా ఉండాలి. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని గంజాయి నియంత్రణ కు ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేయాలి. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా, సేవించడంపై నిఘా, నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిందితులను పట్టుకొని కేసులు నమోదు చేసి జైలు కి పంపాలి. అదేవిదంగా చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేదినియంత్రణ కోసం అధికారులులేదు అని హెచ్చరించారు.వినాయక నవరాత్రిఉత్సవాలుప్రశాంతంగాజరిగేలా చర్యలు తీసుకోవాలని అధికరులను ఆదేశించారు. విగ్రహాల ప్రతిష్ఠాపన విషయంలో నిర్వాహకులతో ముందుగానే సమావేశాలు ఏర్పాటు చేయాలని, ఎక్కడా శాంతిభద్రతల సమస్య తలెత్తనివ్వొద్దన్నారు. మండపాల్లో డీజే ఏర్పాటుకు అనుమతి లేదని, ప్రతి మండప నిర్వాహకుల వివరాలు తీసుకోవాలన్నారు. మండపం వద్ద తప్పనిసరిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేయాలన్నారు.



## మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం అందించిన వెంకటేశ్వరరావు

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజురాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద బీద కుటుంబం పల్లాటి రాజ నరసయ్య అను అతను ఇంటిదగ్గర ఉపాధి లేక ఎలాంటి ఆస్తుపాస్తులు లేక ఉపాధి కోసం లక్షల అప్పులతో గల్ఫ్ దేశానికి వెళ్లి అక్కడే ఉపాధి పొందుతున్న సందర్భంలో కొన్ని నెలల తర్వాత బ్రెయిన్ స్టోక్ రావడంతో తిరిగి సొంత గ్రామానికి చేరుకున్నారు గత కొన్ని నెలల నుండి వైద్య పరీక్షలు చేసుకుంటున్న సందర్భంలో బ్రెయిన్ స్ట్రోక్ పక్షవాతం రావడం జరిగిందని రాజ నరసయ్య భార్య వసంత తెలిపారు వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు ఆర్థికంగా అప్పులు పెరిగిపోయాయని రెక్క ఆడితే తప్ప డొక్కా నిండని పరిస్థితి దాదాపు రెండు నుంచి మూడు లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగినది కుటుంబ యజమాని ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో ఆర్థిక సమస్యలతో కుటుంబ ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఆర్థిక సహాయం కొరకు ఆశిస్తున్న సందర్భంలో ఇట్టి విషయాన్ని గూడెం గ్రామానికి చెందిన చిట్టినేని మాధవి వెంకటేశ్వరరావు దంపతులకు మండల కేంద్రానికి చెందిన కొల్లూరు శంకర్ వారి కుటుంబ పరిస్థితిని వెంకటేశ్వరరావుకు వివరించగా వారు పెద్ద మనసుతో వెంటనే స్పందించి రాజనర్సయ్యకు మెరుగైన వైద్యం కోసం 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందించడం జరిగింది ఈ సందర్భంగా ఆర్థిక అందించిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు దంపతులకు కుటుంబ సభ్యులు పలువురు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కొల్లూరు శంకరయ్య కొల్లూరి నాగరాజ్ ముక్క నరసయ్య సుంచు సుదర్శన్ కూర సంతోష్ గున్నాల పరిసరాములు పెద్ది దేవరాజ్ బీసా నరసింహులు లచ్చవ్వ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా బి.ఎస్ రాములు జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన బిసి యువజన సంఘం రాష్ట్ర నాయకులు శికారి గోపికృష్ణ

మన సాక్షి గొంతుక జగిత్యాల ఆగస్టు 23:తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కి నిరంతరం కృషి చేసిన మహనీయులు బి.ఎస్ రాములు అని బిసి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ పాత్రికేయులతో మాట్లాడుతూ అన్నారు.శనివారం జగిత్యాల పట్టణము లోని ఎస్.కే.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ,పి.జీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ మొట్ట మొదటి చైర్మన్ బిఎస్ రాములు జన్మదినం పురస్కరించుకొని బిసి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం గోపికృష్ణ మాట్లాడుతూ రాములు సర్ జన్మదినంలో మేము పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తూ రాములు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని, బిసి ల స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ల సాధనకై తమ వంతుగా కృషి చేయాలని వారిని ఈ సందర్భంగా కోరారు.ఇట్టి జన్మదిన వేడుకల కార్యక్రమంలో ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ , పిజీ కళాశాలల సంయుక్త ప్రిన్సిపాల్ అశోక్ బిసి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ బిసి యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అనాధ మృతదేహానికి అంత్యక్రియలు.

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ఎర్రుపాలెం మండలం గంగ దేవరపాడు కట్లేరు ప్రాజెక్ట్ వద్ద నీటిలో గుర్తుతెలియని పురుషుడి (45)మృతదేహం లభ్యమవగా. అప్పటికే చనిపోయి వారం రోజులు అవ్వడంతో మృతదేహం గుర్తుపట్టడానికి వీలు లేనంతగా పూర్తిగా కుళ్ళిపోయినది.ఆ సమయంలో అత్యంత కష్టంతో ఎర్రుపాలెం సబ్ ఇన్స్పెక్టర్ రమేష్,ఆర్కే ఫౌండేషన్ వారి సహకారంతో ఆనాధ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.పూర్తిగా కుళ్లి పోయిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని అత్యంత కష్టంతో ఒడ్డుకు చేర్చి పోస్టుమార్టం అనంతరం అంత్యక్రియలు నిర్వహించిన ఆర్కే ఫౌండేషన్ వారిని ఎర్రుపాలెం పోలీసు సిబ్బందిని పలువురు అభినందించారు.



## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల 30 పడకల ఆసుపత్రి మంజూరు చేయుటకు

ముస్తాబాద్ మనసాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు ముస్తాబాద్ మండలంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో ముస్తాబాద్ లో డిగ్రీ కళాశాల మరియు 30 పడకల ఆసుపత్రి మంజూరు చేయాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ధర్నా చేయడం జరిగినది కేసులు కావడం జరిగినది ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయాలని ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని లేనియెడల పెద్ద ఎత్తున బిజెపి ఆధ్వర్యంలో అన్ని గ్రామాల యువతను కలుపుకొని పోరాటం చేయడం జరుగుతుంది

## కేంద్ర గణాంక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఆదాయ వ్యయాలపై సర్వే



మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి ఆగస్టు 23: కేంద్ర గణాంక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ గణాంక కార్యాలయం కరీంనగర్ బృందం ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో సర్వే నిర్వహించారు.ఈ సర్వేలో సంఘటిత సేవా రంగం మరియు అసంఘటిత భవన నిర్మాణాలపై అయ్యే ఖర్చులు ఆదాయము మరియు వ్యయాలపై సర్వే నిర్వహించడం జరిగింది.ఈ సర్వే ముఖ్య ఉద్దేశం వ్యవసాయేతర రంగంలోని చిన్న వ్యాపారాల ఆర్థిక పరిస్థితిని వాటి పనితీరును తెలుసుకోవడ%శీ%.ఇట్టి కార్యక్రమంలో జాతీయ గణాంక శాఖ హెడ్ ఆఫీస్ కార్యాలయ అధిపతి గోవర్ధన శ్రీనివాస రావు,ఆకు బత్తిని శ్రీనివాస్, గుర్రం శ్రీనివాస్ గౌడ్,రవితేజ రెడ్డి, శ్రీకాంత్, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్, కోరుట్ల మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వార్డు ఆఫీసర్స్ , బిల్ కలెక్టర్లు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవ భారత్ సాక్షరతా కార్యక్రమం

చదువుకుందాం రండి చదువు నేర్పుదాం రండి






మన సాక్షి గొంతుక మేడిపల్లి ఆగస్టు 23: మేడిపల్లి మండల కేంద్రంలో (ఉల్లాస్) %ఖూూూ% (వయోజన విద్య) " అండర్స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ " కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల వివోఏలు మరియు ప్రతి గ్రామము నుండి ఒక ఉపాధ్యాయుడు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆకుల లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో 8 నుండి 15 సంవత్సరాల పైబడిన నిరక్ష రాస్యులను గుర్తించి ప్రతి ఎనిమిది నుండి పదిమందికి ఒక వాలంటీర్ను నియమించి అక్షరాస్యులుగా మార్చడం జరుగుతుందనీ పేర్కొన్నారు.నిరక్షరాస్యులకు బోధన కార్యక్రమంలో ముఖ్యంగా 1) ప్రాథమిక అక్షరాస్యత2) కీలకమైన జీవన నైపుణ్యాలు 3) ప్రాథమిక విద్య 4) వృత్తి నైపుణ్యాలు 5) నిరంతర విద్య వంటి విషయాలపై ప్రధానంగా దృష్టి పెడతారనీ సూచించారు.ఇట్టి కార్యక్రమమునకు మేడిపల్లి ఎంపీడీవో ఆర్.పద్మావతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇట్టి కార్యక్రమంలో ఏపిఎం శంకర్ , మండల విద్యాధికారి ఆకుల లక్ష్మీ నరసయ్య , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హమీద్,రిసోర్స్ పర్సన్లు గోవర్ధన్ సురేందర్ సి ఆర్.పి లు చంద్రశేఖర్ ,రాధా ,%వీ×ూ% రమేష్ , సిసిఓ రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడల్లో విజయం సాధించిన చిన్నారులు



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు ముస్తాబాద్ మండలం %-% పోతుగల్ గ్రామం మండల స్థాయి క్రీడల్లో విజయం సాధించిన మా ప్రతిభావంతులైన క్రీడాకారులను ఘనంగా సత్కరించి బహుమతులు అందజేశాం వారి కష్టపడే మనసు అందరికీ ఈ విజయాలు వారి భవిష్యత్తు గమ్యాలకు మెట్టుపడిగా నిలవాలి."ఆటలో నేర్చుకున్న క్రమశిక్షణ, పట్టుదల %-% జీవితంలో మహా విజయాలకు దారి చూపుతుంది! ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వారిలో ముస్తాబాద్ మండల ఎం ఈ ఓ రాజిరెడ్డి జడ్.పి.హెచ్.ఎస్ పోతుగల్ ప్రాధానోపాధ్యాయులు రాధాకిషన్ రావు , పి ఈ టి ల కృషి ప్రత్యేకంగా నిలిచింది. ముఖ్య అతిథులుగా హాజరైన గల్ఫ్ ఎన్ఆర్ఐ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస ముస్తాబాద్ మాజీ సర్పంచ్ ఓరగంటి తిరుపతి పోతుగల్ పంచాయతీ మెంబర్ జంగరాజు వరి వెంకటేష్, వంగపెల్లి వెంకటేష్, రాజుతో పాటు ఉపాధ్యాయులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత

మన సాక్షి గొంతుక కోరుట్ల ఆగస్టు 23: కోరుట్ల పట్టణంలోని డిగ్రీ కళాశాల అధ్యాపకులు విద్యార్థుల భాగస్వామ్యంతో శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో , విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొని పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ సందీప్ కుమార్ మాట్లాడుతూ చుట్టు పక్కల ప్రాంతాలను శుభ్రంగా ఉంచడం మనందరి భాధ్యత అన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వి.రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో,విద్యార్థులు,ఆధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

మన సాక్షి
గొంతుక
ఆదివారం 24 ఆగస్టు 2025



# సెప్టెంబరు 9న ఛలో హైదరాబాద్.

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగష్టు 23 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)రాయికల్ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బేక్కం వెంకటేష్ ఆధ్వర్యంలో రామాజీపేట గ్రామం లో వృద్ధులు వికలాంగులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంనికి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు. రాయికల్ మండల ఇంచార్జి, నక్క సతీష్, కో ఇంచార్జి పొడేటి సునీల్ హాజరై మాట్లాడుతూ వికలాంగులకు 4000 నుండి 6000 వరకు,వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు చేనేత కార్మికులు మరియు ఇతర ఆసరా చేయూత పెన్షన్లను 2000 నుండి 4000 వరకు పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి నమ్మించి అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలల తర్వాత కూడా ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు పెంచకుండా వారి బకాయిలను చెల్లించకుండా పెన్షన్ దారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ సెప్టెంబర్ 9న హైదరాబాదులో జరగబోయే మహాగర్జనకు మండల వ్యాప్తంగా ఉన్న పెన్షన్ దారులు వేలాదిగా తరలిరావాలని కోరారుఈ కార్యక్రమంలో నల్ల నరేందర్, బేక్కం శేఖర్,మనోజ్, దీపక్, సుమన్, నరసయ్య, దిలీప్, దివ్యాంగులు పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు ను అందజేసిన కాంగ్రెస్ నాయకులు

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 23 వడియారం గ్రామానికి చెందిన డాక్టర్ మీర్ హబీబ్ అలీ కి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో 60 వేల రూపాయలు సీఎం ఆర్ ఎఫ్ చెక్కును కాంగ్రెస్ నాయకులు అందజేయడం జరిగినది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు గీతకార్మికుడు అంకన్న గారి వెంకట గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మా వడియారం గ్రామానికి చెరుకు ముత్యంరెడ్డి కుమారుడు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఇప్పటి వరకు 16 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు రావడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గీతా కార్మికుడు వెంకట గౌడ్, దుబ్బాక యువజన నాయకుడు సాయికుమార్ గౌడ్, సాకలి అంజయ్య, మామిండ్ల బాలయ్య, నడి గొప్ప హరీష్, పోతల పెద్ద కృష్ణ, ఎరుకల ఎల్లం, బిస్కీ రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొనడం జరిగినది.




## నేరాల నియంత్రణకై సిసి కెమెరాలు

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం మన సాక్షి గొంతుక న్యూస్ ఆగష్టు 23 న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)నేరాల నియంత్రణకు ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మెట్ పల్లి ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు. నేరాల నియంత్రణకు పట్టణంలోని పలు కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటును ఆయన పరిశీలించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వ్యాపార సంస్థలకు, ఇళ్లకు కూడా సీసీ కెమెరాలు బిగించుకోవడం ద్వారా నేరాలు జరిగినప్పుడు త్వరితగతిన నేరస్తులను పట్టుకునే వీలు ఉంటుందన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరస్తుడు కూడా నేరం చేసేందుకు జంకుతారని ఆయన పేర్కొన్నారు. పట్టణంలోని ముఖ్య కూడలలో వ్యాపారులు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఎస్ఐ కిరణ్ కుమార్ సూచించారు. డిపార్ట్మెంట్ కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా అవగాహన కల్పిస్తుందని వివరించారు. పట్టణంలో ముఖ్య కూడలను గుర్తిస్తున్నామని,ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా వ్యాపార, వాణిజ్య సంస్థల తోడ్పాటు తీసుకుంటామని అన్నారు.



## భీమారం మండల స్థాయి క్రీడా సమాఖ్య సమావేశం


మన సాక్షి గొంతుక భీమారం ప్రతినిధి (జవ్వాజి గంగాధర్) ఆగస్టు 23: భీమారం మండల స్థాయి క్రీడా పోటీల నిర్వహణ కొరకు పాఠశాల క్రీడా సమాఖ్య సమావేశం మండల విద్యాధికారి యాలం మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల స్థాయిలో జరగబోయే పాఠశాలల క్రీడా సమయాలను గూర్చి చర్చించటం జరిగింది. క్రీడా పోటీల షెడ్యూల్ ను ఈ క్రింది విధంగా నిర్ణయించడం జరిగింది .1) 01- 09-25 (సోమ) - అండర్ 14 మరియు 17 బాలురు కబడ్డీ, ఖో ఖో, వాలీ బాల్, అథ్లెటిక్స్ 2) 02-09-25 (మంగళ)- అండర్ 14 మరియు 17 బాలురు కబడ్డీ, ఖో ఖో, వాలీ బాల్, అథ్లెటిక్స్ 3) 03-09-25(బుధ) అండర్ 14 మరియు 17 బాలికలు కబడ్డీ, ఖో ఖో, వాలీ బాల్, అథ్లెటిక్స్ 4) 04-09-25 (గురు)అండర్ 14 మరియు 17 బాలికలు కబడ్డీ, ఖో ఖో, వాలీ బాల్, అథ్లెటిక్స్ ఇట్టి క్రీడా పోటీలు మండల కేంద్రంలోని స్థానిక భీమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం లో నిర్వహించనున్నట్లు ఎస్.జి.ఎఫ్ మండల కార్యదర్శి పిసరి తిరుమలేష్ తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మండల పీడీలు క%శీ%డ్లపల్లి కిషోర్ , ముత్యాల ప్రశాంతులు పాల్గొన్నారు.




## ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సంస్కృతిక కళాబృందం

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగష్టు 23 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)తెలంగాణ సాంస్కృతిక సారథి(జగిత్యాల) కళాబృందంచే పారిశుద్ధ్య నిర్వహణ మరియు మత్తు పదార్థాల (డ్రగ్స్)వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కార్యక్రమం .గొల్లపెల్లి మండలం రందామునిపల్లి లక్ష్మీపూర్,భీమరాజు పల్లి, గ్రామాల్లో తెలంగాణ సాంస్కృతికసారథి (జగిత్యాల) కళాబృందంచే తమ అట పాటల ద్వారా అవగాహన కలిపించారు.ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడాలని చూచించారు. గ్రామలల్లో యువత గంజాయి మరియు డ్రగ్స్ కు బానిసై తమ విలువైన భావిషత్తును నాశనం చేసుకుంటున్నారని.యువత మత్తుకు బానిస కాకుండా సమాజంలో గౌరవంగా బతకాలని.నలుగురికి ఆదర్శంగా నిలవాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో. గ్రామపంచాయతీ కార్యదర్శులు, తెలంగాణ సాంస్కృతికసారధి కళాకారులు,నాయకులు ఆశా వర్కర్లు,అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘాలు, గ్రామస్తులు,పంచాయితీ సిభంది పాల్గొన్నారు

## కామ్రేడ్ సుధాకర్ అనారోగ్యంతో మృతి



మన// సాక్షి// గొంతుక//గోదావరిఖని// గోదావరిఖని అనారోగ్యం తో సిపిఐ మాజీ కేంద్ర ప్రధాన కార్యదర్శి,మాజీ నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణంచెందాడం ప్రజాఉద్యమాలకు తీరని లోటు. కామ్రేడ్ సుధాకర్ రెడ్డి కి రైతుకూలీ సంఘం (ఆర్ సి ఎస్ ), అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ,(ఏ ఐ ఎఫ్ టి యు ), ఎస్ జి ఐ బి కె ఎస్., ఏ ఈ. పి ఓ డబ్ల్యు (ఎస్) కమిటి లు విప్లవ జోహార్లు అర్పిస్తున్నాయి.నేడు దేశంలో పెరిగిపోతున్న పాసిజానికి వ్యతిరేకంగా విప్లవశక్తుల ఐక్యత జరుగుతున్న తరణం లో కామ్రేడ్ సుధాకర్ రెడ్డి మరణ్ణించడం ఎంతో విచారకారం. కామ్రేడ్ సుధాకర్ రెడ్డి ఆశయాలను కొనసాగించడమే మన కర్తవ్యం. కామ్రేడ్ సుధాకర్ రెడ్డి కుటుంబానికి, సిపిఐ శ్రేణులందరికి మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.






## సఫాయి కార్మికులకు ఎనర్జీ డ్రింక్ ( ఫ్రూట్ జ్యూస్).పంపిణీ

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 23 లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో చేగుంట గ్రామపంచాయతీ ఆఫీసు ప్రాంగణంలో సఫాయి కార్మికులకు ఎనర్జీ డ్రింక్ (ఫ్రూట్ జ్యూస్ )పంపిణీ చేయడం జరిగింది .ఎనర్జీ డ్రింక్ ని 30 మంది సఫాయి కార్మికులకు మరియు పంచాయతీ సిబ్బందికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ లయన్ శంభుని శ్రీనివాస్ మాట్లాడుతూ రోజు ఉదయమే 5 గంటల నుండి కార్మికులు దుమ్ముదూలిలో పనిచేస్తూ ప్రతికూల వాతావరణంలో సైతం సేవ చేస్తూ గ్రామాన్ని శుభ్రంగా ఉంచే ఈ కార్మికులకు ఎంత సాయం చేసిన తక్కువే అని కొనియాడారు. అదేవిధంగా గ్రామపంచాయతీ ఈవో శ్రీ నరేష్ మాట్లాడుతూ మా పంచాయతీ సిబ్బందినీ గుర్తు పెట్టుకొని మరీ లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట వారు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో నరేష్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ శంభుని శ్రీనివాస్, జోన్ చైర్ పర్సన్ లయన్ ఆకుల సుఖేందర్,ఫాస్ట్ ప్రెసిడెంట్లు లయన్ వంటరి రామ్ రెడ్డి, లయన్ దాసోజు వీరబ్రహ్మం,లయన్ తుమ్మ శ్రీనివాస్, సభ్యులు లయన్ న్యాలపల్లి సతీష్ కుమార్, లయన్ ధలే అమరేంద, ల యన్ పులబోయిన రవి కుమార్,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్యాల లో హై మాక్స్ లైట్లు ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం

మన సాక్షి గొంతు/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్

మల్యాల మండల కేంద్రంలో ఇటీవల మంజూరు చేసిన హై మాక్స్ లైట్లను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం స్థానిక నాయకులతో కలిసి మల్యాల అంగడి బజార్లో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి లక్ష్మారెడ్డి దారం ఆది రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి-శ్రీనివాస్ గౌడ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, ముత్యాల రామలింగ రెడ్డి, చంద్రశేఖర్, కంచర్ల లక్ష్మణ చారి, మ్యాక లక్ష్మణ్, వంశిధర్, కోరేపు వెంకటేష్, కటకం వినయ్ , నులుగొండ సురేష్, బాబు, శ్రీనివాస్, జగదీశ్వర్,నక్క అనిల్ , పృధ్వీరాజ్, పంచాయతీ కార్యదర్శ శ్రీకాంత్, బాలే శ్రీనివాస్, దేవన్న ,బట్టు విజయ్ , శంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ఉత్సవాలపై సమన్వయ సమావేశం



మన సాక్షి గొంతుక/గండిడ్ ప్రతినిధి: గండిడ్ మండలంలో గణపతి ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించేందుకు తహసీల్దార్ మల్లికార్జున రావు ఆధ్వర్యంలో శనివారం అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజలు భక్తిశ్రద్ధలతో పండుగలు జరుపుకునేలా భద్రత, ట్రాఫిక్, విద్యుత్ సరఫరాపై కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలీసులు రాత్రి 10 తర్వాత లౌడ్‌స్పీకర్లు, డీజేలకు అనుమతి లేదని, నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ శాఖ,విద్యుత్ శాఖ, పోలీస్ శాఖ అధికారులు అనుమతులను సకాలంలో పొందాలని, బలవంతపు వసూళ్లు చేయరాదని సూచించారు. ప్రజల సహకారంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మల్లికార్జునరావు, ఎంపీడీవో హరిశ్చంద్ర రెడ్డి, ఎస్సై శేఖర్ రెడ్డి,ఆర్ ఐ యాసిన్ , ఎంఈఓ జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు నెలలుగా పార్ట్ టైం ఉద్యోగులకు అందని జీతాలు.



తిరుమలయపాలెం మన సాక్షి గొంతుకఆగస్టు (23).. రాష్ట్రవ్యాప్తంగా సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో పార్ట్ టైం టీచర్లుగా పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయ సిబ్బందికి గత రెండు నెలలుగా వేతనాలు అందడం లేదని, చాలీచాలని జీతాలతో పూట గడవడం కూడా కష్టంగా ఉందని ఖమ్మం రీజియన్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు జినక. వెంకటేశ్వర్లు గారు ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ వెల్ఫేర్ గురుకులంలో వేల సంఖ్యలో పనిచేస్తున్న అర్హులైన టీజీటీ, మరియు పిజిటి,మరియు లెక్చరర్స్ అందర్నీ కాంట్రాక్ట్ టీచర్లుగా మార్చాలని, అలాగే అన్ని గురుకులాలతో పాటు సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో కూడా సమాన పనికి సమాన వేతనం అందించి, అందరికీ న్యాయం చేయాలని ,ప్రతి నెల జీతాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జినుగు. రత్నాకర్, శరత్, నూరాని, నరేష్ ,వెంకటయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## నానో యూరియా వాడితే
## అధిక లాభాలు: ఏవో నరేందర్

మన సాక్షి గొంతుక/ మహమ్మదాబాద్/గండీడ్ ప్రతినిధి:నానో యూరియా వినియోగం ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని గండీడ్ మండల వ్యవసాయ అధికారి (ఏవో) నరేందర్ తెలిపారు. %ఖాజూ% చైర్మన్ లక్ష్మీనారాయణతో కలిసి రైతులకు అవగాహన కల్పించిన ఆయన మాట్లాడుతూ, సాధారణ యూరియా 45 కిలోల బస్తాకు బదులుగా కేవలం 500 మి.లీ. నానో యూరియానే సరిపోతుందని వివరించారు.సాధారణ యూరియా ఎకరానికి రెండు బస్తాలు అవసరమయ్యే చోట, నానో యూరియా 500 మి.లీ. చాలు అని తెలిపారు. దీనిని పంటపై నేరుగా పిచికారీ రూపంలో వాడడం వల్ల పంట యొక్క అన్ని భాగాలకు సులభంగా అందుతుందని, తద్వారా పోషకాలు సమర్థవంతంగా పంటకు చేరి అధిక దిగుబడికి దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా పగిడియాల్ గ్రామానికి చెందిన రైతు బంగారు కృష్ణయ్య, రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు సంద్రస్ రాములు, లింగాయపల్లి గ్రామానికి చెందిన యువ రైతు హనుమన్ పల్లి భాస్కర్ తదితరులు ముందుకు వచ్చి స్వయంగా నానో యూరియాను కొనుగోలు చేశారు.వ్యవసాయంలో కొత్త సాంకేతికతలను అంగీకరించి, ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు అధిక లాభాలు పొందేందుకు నానో యూరియా రైతులకు ఎంతో మేలు చేస్తుందని ఏవో నరేందర్, చైర్మన్ లక్ష్మీనారాయణ సూచించారు.




## సురవరం సుధాకర్ రెడ్డి
## కి ఘన నివాళి

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, ఆగస్టు 23. రామకృష్ణాపూర్ సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకాయల లింగయ్య ఆధ్వర్యంలో సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి నల్లగొండ పార్లమెంట్ సభ్యులు అమరజీవి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... సిపిఐ పార్టీలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ ఈ రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను ఎదిరిస్తూ ముఖ్యంగా విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా పోరాడిన ప్రధాన ప్రతిపక్షంగా ఉండి విద్యుత్ ఉద్యమాన్ని నడిపించిన కామ్రేడ్స్ సురవరం సుధాకర్ రెడ్డి మరణించడం యావత్ ప్రపంచానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు, సంపత్, మామిడి గోపి ఎస్ కిష్టయ్య, ఎగుడ మొండి, యువజన సమైక్య నాయకుడు ఇరవేణి రవీందర్, గుమాస మల్లేష్, ముతుకుల రాజన్న, గజ్జి రమేష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## జనహిత పాదయాత్ర ఏర్పాటు
## చొప్పదండి రామగుండం ఎమ్మెల్యేలు

మన// సాక్షి //గొంతుక //గోదావరిఖని//ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ చొప్పదండి నియోజకవర్గంలో పర్యటించారు. జరగనున్న ఆగస్ట్ ఈనెల 24వ తారీఖు రోజున తెలంగాణ పీసీసీ ఆధ్వర్యంలో జనహిత పాదయాత్రకు సంబంధించిన ఏర్పాట్లను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నియోజకవర్గాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు విశేషంగా పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఈ జనహిత పాదయాత్ర ప్రజల సమస్యలను వెలుగులోకి తేవడమే కాకుండా, రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం లక్ష్యమని తెలిపారు.చొప్పదండి నియోజకవర్గంలో పాదయాత్ర విజయవంతం కావడానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజనులు, మహిళా కార్యకర్తలు కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఏఎస్ఐ.అనారోగ్యంతో మరణించిన భద్రత.
## ఎక్స్గ్రేషియా.8 లక్షల చెక్కు అందజేసిన కమిషనర్

మన// సాక్షి// గొంతిక// గోదావరిఖని//రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రామకృష్ణపూర్ పోలీస్ స్టేషన్లో ఎఎస్ఐగా విధులు నిర్వర్తించిన ఎం. వెంకట్ రెడ్డి(70) అనారోగ్యంతో మరణించగా, ఆయన కుటుంబానికి భద్రత ఎక్స్గ్రేషియా రూపంలో రూ.8 లక్షల చెక్కును పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా (ఐపీఎస్) అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్ కుటుంబాల సంక్షేమం పట్ల శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వ పథకాలన్నీ త్వరితగతిన అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ మల్లారెడ్డి, ఏఓ శ్రీనివాస్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మాదాబాద్ మండల ఇంచార్జిగా
## కుర్వ కృష్ణ నియమితులు



మన సాక్షి గొంతుక/మహమ్మదాబాద్ ప్రతినిధి: రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా మండల ఇంచార్జిలను నియమించింది. ఈ క్రమంలో మహమ్మాదాబాద్ మండల ఇంచార్జిగా మాజీ మండల అధ్యక్షులు కుర్వ కృష్ణను పార్టీ నియమించింది. ఈ నియామకం జిల్లా స్థానిక ఎన్నికల సన్నాహాల్లో భాగంగా జరిగింది, దీని ద్వారా బీజేపీ తమ సంస్థాగత బలాన్ని మరింత పటిష్ఠం చేసే దిశగా అడుగులు వేస్తోంది.కుర్వ కృష్ణ, ఈ సందర్భంగా మాట్లాడుతూ, తనకు ఈ కీలక బాధ్యతను అప్పగించిన జిల్లా స్థానిక ఎన్నికల ఇంచార్జి బాలేశ్వర్ గుప్తా, జిల్లా అధ్యక్షులు రాజన్నతో పాటు ఇతర సీనియర్ నాయకులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. పార్టీ నాయకత్వం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. రాబోయే స్థానిక ఎన్నికల్లో మహమ్మాదాబాద్ మండలంలో బీజేపీ బలాన్ని చాటడానికి అహర్నిశలు కృషి చేస్తాను,అని ఆయన అన్నారు.



## ఘనంగా సింగల్ విండో చైర్మన్
## జన్మదిన వేడుకలు

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 23 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్) గొల్లపెల్లి మండలం శంకర్రావుపేట్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సుద్దాల మహేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ప్రత్యేక ఆహ్వానితులు రాష్ట్ర నాయకులు పెగడపల్లి సింగిల్ విండో చైర్మన్ ఓరగంటి రమణారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు సుద్దాల మహేష్ మాట్లాడుతూ ఓరగంటి రమణారావు నిరుపేదల పాలిట దేవుడిగా ఎంతోమందికి సహా సేవకుడిగా నిత్యం ప్రజల్లో ఉంటున్నాడని ఆపదలో ఉన్నవాడికి అన్నగా ఉన్నాడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంతేలుపుల వంశీ,సుద్దాల రాకేష్,సుద్దాల రిషి,కొత్తూరి రాకేష్ ,బొల్లె గంగారాం,సుద్దాల వినయ్, జిలపెల్లి నంపెల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలకు
## పోలీస్ శాఖ పలు సూచనలు



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజుపోలీస్ శాఖ నియమ నిబంధనలు తప్పక పాటించాలి. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు సీఐ మొగలిరాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని సిరిసిల్ల జిల్లా సీఐ మొగిలి ఆధ్వర్యంలో వినాయక చవితి మండప నిర్వాహకులకు పోలీసుల పలు సూచనలు చేశారు.. ఈ సందర్భంగా వారు తెలుపుతూ వినాయక చవితి మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ముందుగానే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ మొగిలి తెలిపారు. డీజే బాక్సులు, రోడ్లపై ట్రాఫిక్ ఇబ్బందులు కలిగేలా మండపాలు ఏర్పాటు చేయవద్దని సూచించారు. మండప నిర్వాహకులు ఒక కమిటీగా ఏర్పడి,వారి పేర్లను తెలిపి అనుమతి తీసుకోవాలని, తెలిపారు, మండపాలకు పూర్తి బాధ్యత నిర్వాహకులదే ప్రతి మండపల వద్ద తప్పక సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు, గణేష్ మండపాల్లో 24 గంటలు కనీసం ఒకరైన వాలంటరీగా అందుబాటులో ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు, మండపాల వద్ద రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకలను వినియోగించాలినీ తెలిపారు, మండపాలలో అనుమానస్పద బ్యాగులు వస్తువులు వ్యక్తులు కనబడితే డయల్ 100 కి స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు, గణేష్ మండపం వద్ద శోభయాత్రలో మహిళలకు పిల్లలకు ఇబ్బంది కలిగిస్తే నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నియమా నిబంధనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణ గణేష్ నవరాత్రులు జరగడానికి పోలీసు వారికి సహకరించాలని కోరారు,

## ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
## ఆర్థిక సహాయం అందజేత



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, ఆగస్టు 23.రామకృష్ణాపూర్ పట్టణ పరిసర ప్రాంతాలలో పేదవారికి ఆపద వస్తే మేమున్నామంటు ముందుకొచ్చి పేదవారికి ఆర్థిక సహాయం అందిస్తున్నారు ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు. అందులో భాగంగా రామకృష్ణపూర్ పట్టణంలోని మల్లికార్జున నగర్ కి చెందిన సంధవేణి నాగమణి అనే పేదింటి మహిళకు 10 వేల చెక్కును ఆర్థిక సహాయం అందించారు. నాగమణి కి హై బిపి వచ్చి, మెదడులో నరం తెగి రక్తం గడ్డ కట్టడంతో కరీంనగర్ లోని ఆసుపత్రిలో చికిత్స చేయించారు. పేద కుటుంబం కావడంతో మెరుగైన వైద్యం కొరకు కుటుంబ సభ్యులు దాతల సహాయం కోరడంతో ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వారి ఇంటికి వెళ్లి నాగమణి కుమారుడు రాజు, సంతోష్ లకు 10 వేల చెక్కును ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....నిస్సహాయ స్థితిలో ఉండి సహాయం కోసం ఎదురు చూసే ప్రతి ఒక్కరికి ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలుస్తుందని తెలిపారు.నేటి యువత సేవా కార్యక్రమలలో ముందుండాలని కోరుతున్నామని అన్నారు. దాతలు ఇంకెవరైనా ఉన్నట్లయితే పేద కుటుంబానికి అండగా నిలవాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్స్ జెట్టి శ్రీనివాస్,బీనవేన సంపత్, సట్ల మహేందర్, సభ్యులు కోడిపాక అశోక్, ఎం తిరుపతి, బి. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## బీసీల చైతన్యమే లక్ష్యంగా
## ప్రతి ఒక్కరు పని చేయాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వైష్ణవి గార్డెన్లో మన ఆలోచన సాధన సమితి (మాస్) ఆధ్వర్యంలో బీసీల సమావేశం సభాధ్యక్షులు మారోజు రాజు చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ మనకోసం మన పిల్లల భవిష్యత్తు కోసం మన అందరి విముక్తి కోసం బీసీల చైతన్యమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు. 9 నెలల క్రితం మన ఆలోచన సాధన సమితిగా మన ముందుకు వచ్చిందని, అనేక మంది ఆలోచనపరులు మేధావులు కార్మిక సంఘాల నాయకులు, విద్యార్థి, యువజన, ఉద్యోగ, మహిళా సంఘాలు అనేకమంది జత కలిశారని గుర్తు చేశారు. నేడు వందలాది మంది క్రియాశీలక సభ్యులతో ఈ సంస్థ అనతి కాలంలోనే వందలాది మండలాలలో కార్యక్రమాలు నిర్వహించే స్థాయికి ఎదిగిందని, జనవరిలో యాదగిరిగుట్టలో రెండు రోజుల శిక్షణ శిబిరాలు నిర్వహించుకున్న ఘనత ఈ సంస్థ దేనని అన్నారు. బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గడ్డం నరసింహ గౌడ్, దొంత ఆనందం, పూస నరసింహ బెస్త, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొంపోజు నరహరి చారి, బిసి నాయకులు అశ్వాల బాలరాజు, ఓరిగంటి శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పల్లె గోపాల్ గౌడ్, తాళ్ల మహేష్ గౌడ్,ఆడాల గణేష్, ఇందిరాల రమేష్, మాజీ ఎంపీపీ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని
## యువకుడు ఆత్మహత్య



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:మోసంగి గ్రామానికి చెందిన బొంగరాల శ్రీధర్ తండ్రి లింగయ్య వయసు 21 సంవత్సరాలు, కులం మాదిగ అను వ్యక్తి తేదీ 22.8.2025 నాడు సాయంత్రం అతని తల్లి బొంగరాల వెంకటమ్మ ఏం పని చేయకుండా తిరుగుతున్నావని మందలించడంతో మన స్థాపం చెంది ఇంట్లోనే ఉన్నటువంటి ఫ్యాన్ కి లుంగీతో ఉరివేసుకోవడంతో చనిపోయినాడు బొంగరాల శ్రీధర్ మృతిపై ఫిర్యాదు రాగా గుర్రంపోడు ఎస్ఐ పసుపు లేటి మధు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## జిల్లాలో ఉత్తమ పోలీస్ స్టేషన్ గా
# మల్యాల పోలీస్ స్టేషన్




మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం జరిగిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్. ఈ సమీక్షా సమావేశానికి మల్యాల ఎస్.ఐ ఎ. నరేష్ కుమార్ హాజరు అవగా నెల వారి సమీక్షా లో మల్యాల పోలీస్ స్టేషన్ అన్ని విభాగాలలో జిల్లాల్లోనే ఉత్తమ ప్రతిభ కనబరిచినందున ఉత్తమ ఎస్ హెచ్ ఓ, ఎస్ ఐ గా మల్యాల ఎస్సై ఏ. నరేష్ కుమార్ ను అభినందించి ప్రశంశ పత్రం అందించి అభినందించారు.

## రామగుండం నియోజవర్గ ప్రజలు ఆరోగ్యంగా
# ఉండటమే నా లక్ష్యం



మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని//కార్పొరేషన్ ఏరియా.అభివృద్ధి చేసి చూపించే బాధ్యత మీ రాజన్నది10.05 లక్షల రూపాయల విలువైన ఫాగింగ్ మిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్ రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాగూర్ , రామగుండం మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా 15 ఫైనాన్స్ నిధులతో కొనుగోలు చేసిన రూ. 10.05 లక్షల విలువైన ఫాగింగ్ మిషన్‌ను ఈ రోజు అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ ఏసిపి మడత రమేష్ పాల్గొన్నారు. శానిటేషన్ మరియు దోమల నివారణ కోసం వినియోగించబడి, ప్రజారోగ్యం కోసం ఉపయోగపడే ఈ ఫాగింగ్ మిషన్, రామగుండం పట్టణంలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కొనసాగించడంలో కీలకపాత్ర పోషించనుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ప్రజల ఆరోగ్యం మా ప్రథమ ???ధాన్యత. సమయానుకూలంగా చేపట్టే ఆరోగ్యపరమైన చర్యలతో పాటు, మున్సిపల్ సిబ్బంది సమర్థవంతంగా పని చేస్తే, దోమల సమస్యను తగ్గించగలం," అని తెలిపారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ అధికారులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ ఇవ్వగల అధ్యక్షుడు సోషల్ మీడియా నాయకులు మరియు స్థానిక ప్రజలు హాజరయ్యారు.



## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం
# ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

మన సాక్షి గొంతుక ప్రతినిధి:మంచిర్యాల్, ఆగస్టు 23. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన కామ్రేడ్స్ సురవరం సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో మరణించడం పార్టీకి తీరని లోటని, ఒక గొప్ప మేధావిని పోరాట స్ఫూర్తిని ఇచ్చిన గొప్ప నాయకుడిని నేడు దేశం కోల్పోయిందని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ అన్నారు. నేడు సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి జిల్లా పార్టీ కార్యాలయం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాస్,రేగుంట చంద్రశేఖర్, జోగుల మల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఖలీందర్ అలీఖాన్, బీమనాథుని సుదర్శన్ ,లింగం రవి, జిల్లా సమితి సభ్యులు, దేవి పోచన్న, మిర్యాల రాజేశ్వరరావు,కొట్టే కిషన్ రావు, పార్టీ ప్రజాసంఘాల నాయకులు,గొలి శంకర్, సందిప్ , జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పక్షాలను అస్థిర పరచడమే
# బిజెపి లక్ష్యం...




మన సాక్షి గొంతుక /తొర్రూరు ఆగస్టు 23. ప్రజా ప్రయోజనాల సంక్షేమం-సుపరిపాలన పేరుతో ప్రవేశపెట్టిన రాజ్యాంగ బిల్లు-2025 (130 వ సవరణ బిల్లు) ను ప్రతి పక్షాల నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిర పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లు ను తీసుకు వచ్చిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య అన్నారు. తొర్రూరు పట్టణంలోని తిరుమల ఫంక్షన్ హాల్ లో 2 రోజుల పాటు నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులకు రెండవ రోజు హాజరైన నాగయ్య శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు..భారత దేశ ఫెడరల్ వ్యవస్థను దెబ్బ తీసేందుకు ఉద్దేశించిన నిరంకుశ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిందే తప్ప,అవినీతి ని అంతమొందించడానికి కాదని ఘాటుగా విమర్శించారుముందుగా సిపిఐ పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకరరెడ్డి మృతి పట్ల శిక్షణ తరగతులలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, కుంట ఉపేందర్ ,ఆకుల రాజు, జిల్లా కమిటి సభ్యులు బొల్లం అశోక్, తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్, మండల కమిటీ సభ్యులు సోమిరెడ్డి, మార్క సాంబయ్య, బొల్లం మమత, కొమ్మనబోయిన యాకయ్య, ధరావత్ యాకయ్య, గుద్దేటి సాయి మల్లు, దొనకా దర్గయ్య, ఉమ్మగాని యాకయ్య, జితేందర్ రెడ్డి, గజ్జి రామ్మూర్తి, ఎండి నజీర్, అఫ్జల్ బీ, దొమ్మటి సోమయ్య, శైలజ, శంకర్, తిమిడి రవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించాలి




మన //సాక్షి// గొంతుక// గోదావరిఖని// గోదావరిఖని.కార్పొరేషన్ ఏరియా.పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ శ్రీ అరుణశ్రీ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వినతిరామగుండం నగరపాలక సంస్థ కార్యాలయం ముందు ధర్న రామగుండం మున్సిపల్ కార్యాలయం ముందు పారిశుధ్యం పనులు నిర్వహణలో ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జాయింట్ కలెక్టర్ శ్రీ అరుణ శ్రీ మేడం వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా (సిపిఐ ఎం ఎల్ )మాస్ లైన్ ప్రజాపంథా పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ ఉమ్మడి జిల్లా కమిటీ నాయకులు ఈసంపల్లి రాజేందర్ హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్నటువంటి మురికి కాలువలు, రోడ్ల మరమ్మతులు, పూర్తిస్థాయిలో శుభ్రం చేయకపోవడం వల్ల గ్రామాల్లోడ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రత్యేక నిధులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు లిఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా నాయకులు పుల్లూరి నాగభూషణం, గూడూరి వైకుంఠం, కలువల రాయమల్లు, ఇనుగాల రాజేశ్వర్, చిలుక రాజు ఇరికిల్ల శ్రీనివాస్, ఈడిగమ్మ, స్వరూప, స్పందన,రమ, దేవమ్మ, పాల్గొన్నారు.

## శ్రీనిధి పాఠశాలలో ఈనాడు ప్రతిభ వ్యాసరచన పోటీ విజయవంతం




మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్శ్రీనిధి పాఠశాలలో ఈనాడు ప్రతిభ పోటీలలో భాగంగా ఏఐ ఇండియాస్ జర్నీ ఇన్ సైన్స్ మరియు టెక్నాలజీ అంశంపై వ్యాసరచన పోటీ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని సెక్రటరీ అండ్ కరస్పాండెంట్,ప్రిన్సిపాల్ బి. అంజన బాబు సారథ్యంతో చేపట్టగా విజేతలకు బహుమతులు అందజేశారు.విజేతలు మొదటి బహుమతి సిహెచ్ లావణ్య,రెండవ బహుమతి జ్ఞాన సుప్రీత్ మూడవ బహుమతి చల్లా కార్తిక,ప్రిన్సిపాల్ అంజన బాబు విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో ఈనాడు నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు.పాఠశాల డైరెక్టర్ సిహెచ్ చందు,ఇన్చార్జి ప్రిన్సిపల్ డి. శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.




## మధిర మండలంలో వినాయక మండపాలఏర్పాటుపై
# పోలీసుల కఠిన హెచ్చరిక

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్

వినాయక చవితి వేడుకలు సమీపిస్తున్న తరుణంలో మధిర మండలంలో వినాయక మండపాల ఏర్పాటుపై పోలీసులు ప్రత్యేక సూచనలు జారీ చేశారు.ప్రజా శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి స్పష్టం చేశారు.మండపాల ఏర్పాటు చేసే కమిటీ సభ్యులు తప్పనిసరిగా పోలీసు శాఖ, విద్యుత్ శాఖ,స్థలదాత నుండి అనుమతులు పొందాలని సంబంధిత అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అనుమతులు పొందకుండానే మండపాలను ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## డీజే వినియోగంపై పూర్తిగా నిషేధం

వేడుకల సమయంలో డీజే సౌండ్ సిస్టమ్లకు అనుమతి లేదని పోలీసులు స్పష్టంచేశారు.శృతి మించి శబ్దం చేయడం,రాత్రివేళల్లో సౌండ్ సిస్టమ్ వినియోగించడం, రహదారులు దిగ్బంధం చేయడం, అనధికారిక విద్యుత్ కనెక్షన్లు వాడడం వంటి చర్యలు చేస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.కమిటీల బాధ్యతలువినాయక మండప ప్రాంగణంలో అనుమతి పత్రాలను స్పష్టంగా ప్రదర్శించాలి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని కోరారు.



# ఇందిరమ్మ లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను త్వరగా నిర్మాణం చేపట్టాలని లేనియెడల మంజూరైన ఇండ్లు ఆన్లైన్లో ఎవరి ప్రమేయం లేకుండా తొలగిపోతాయని ఎంపీడీవో మేకల విజయభాస్కర్ అన్నారు శనివారం మండలంలోని ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన టువంటి గ్రామాలలో గ్రామాలలో లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో లబ్ధిదారుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జిల్లాలో మండలము ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో చాలా వెనుకబడి ఉన్నామని మంజూరైనటువంటి లబ్ధిదారులు అందరు కూడా త్వరగా ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టకపోతే ఆన్లైన్లో ఇండ్లు రద్దు అవడమే కాకుండా లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మళ్లీ ఇల్లు మంజూరు కావడం చాలా ఇబ్బందిగా ఉంటుంది కావున లబ్ధిదారులు అందరూ తమకు మంజూరు చేసిన ఇండ్లను ప్రారంభించుకోవాలని ఆయన సూచించినాడు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## కోడిపందాల స్థావరాలపై
# పోలీసుల దాడి

మన సాక్షి గొంతుక ప్రతినిధి : కోటపల్లి, ఆగస్టు 23.మంచిర్యాల జిల్లా లోనికోటపల్లి మండలం కొల్లూరు గ్రామంలోని గోదావరి పరివాహక ప్రాంతంలో జరుగుతున్న కోడిపందాలపై పోలీసులు శనివారం దాడి చేశారు. చెన్నూరు, మహారాష్ట్ర ప్రాంతాలవారు కూడా ఇందులో పాల్గొంటున్నారని ముందస్తు సమాచారం మేరకు కోటపల్లి ఎస్ఐ రాజేందర్ సిబ్బందితో కలసి దాడి చేపట్టారు.పోలీసులు వారి వద్ద నుంచి నాలుగు సెల్‌ఫోన్లు, రెండు కోళ్లు, రూ.5,400 నగదును స్వాధీనం చేసుకున్నారు. కోడిపందాలు వంటి చట్టవ్యతిరేక చర్యల్లో పాల్గొనేవారిపై ఎలాంటి ఉపశమనం ఉండదని, కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజేందర్ హెచ్చరించారు.




## షరతులు లేకుండా రైతులకు సరిపడా
# యూరియా అందించాలి

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర పట్టణంలోని రైతు సహకార సంఘం కార్యాలయం ఎదుట రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ రైతులు ఆందోళన చేయడం జరిగింది.ఈ ఆందోళన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి షరతులు లేకుండా సరిపడా యూరియాను ప్రభుత్వం సప్లై చేయడంలో విఫలం అయిందని అన్నారు.అధికార పార్టీ మంత్రులు ప్రజా ప్రతినిధులు రైతులకు సరిపడా ఎరువులను సప్లై చేస్తున్నట్లు పేపర్లో ప్రకటనలు ఫోటోలు ఇవ్వడం తప్ప నిజానికి రైతులకు సరిపడా యూరియా అందించడంలో విఫలం అయ్యారని అన్నారు.ఈరోజు ఎరువుల కోసం కార్యాలయం వద్దకు వచ్చిన రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు షరతులు విధించడం ఏంటని అన్నారు,నేడు వరి రైతులు దమ్ములోను పత్తి రైతులు మరియు ఇతర రైతులు యూరియా అవసరం తీవ్రంగా ఉన్న సమయంలో రైతుకు ఒక్కొక్కరికి ఒకటి లేదా రెండు లేదా పొలం విస్తీర్ణం బట్టి కట్టలు ఇస్తామని చెప్పడం ఎందుకని ప్రశ్నించారు?

## రాజరాజేశ్వరి అనాధాశ్రమంలో
# అన్నదాన కార్యక్రమం




మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:మానవ దృక్పథంతో గునుగంటి ఆంజనేయులు-లక్ష్మీ లు పట్టణానికి చెందిన రాజరాజేశ్వరి అనాధాశ్రమంలోఅన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ %-%"ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఇది మనకు అంతర్యానందాన్ని ఇస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలోపవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ సభ్యులుజోగు భాస్కర్,కర్రె రాజశేఖర్,జోగు ఉదయ్ నరేంద్ర పవన్,శివ,ఇటుకల శంకర్, అశోక్,నాలిన్,మను తదితరులు పాల్గొన్నారు.



# నిరక్షరాస్యులను అక్షరాస్యులను చేయడమే ఉల్లాస్ ఉద్దేశం

మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్ నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే ఉద్దేశ్యం తో కేంద్ర ప్రభుత్వం ఉల్లాస్(అండర్స్టాండింగ్ ఆఫ్ లైప్ లాంగ్ లెర్నింగ్ పర్ ఆల్ సోసైటిస్) కార్యక్రమం ప్రవేశ పెట్టిందని మల్యాల ఎంఈ వో జయసింహ రావు అన్నారు.శనివారం జగిత్యాల జిల్లా మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉల్లాస్ కార్యక్రమం పై వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ 15 సంవత్సరాల పైబడిన నిరక్ష రాస్యులకు అక్షరాలు నేర్పించేందుకు ఉల్లాస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఇందుకోసం ఆయా గ్రామాల నుండి వచ్చిన టీచర్లను, స్వయం సహాయక సంఘాల వి వో ఏ లను వాలంటిర్లగా నియమించి వారికి శిక్షణ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపిడివో స్వాతి,ఎం ఈ వోజయసింహా రావు రిసోర్స్ పర్సన్లు నాగేశ్వర్ , మహిపాల్,లియసన్ అధికారి ప్రతాప్ రావు , ఎపిఎం దేవరాజం ,సిఆర్పి లు పాల్గొన్నారు.





# ఘనంగా సింగల్ విండో చైర్మన్ జన్మదిన వేడుకలు

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 23 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలం శంకర్రావుపేట్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సుద్దాల మహేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ప్రత్యేక ఆహ్వానితులు రాష్ట్ర నాయకులు పెగడపల్లి సింగిల్ విండో చైర్మన్ ఓరగంటి రమణారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు సుద్దాల మహేష్ మాట్లాడుతూ ఓరగంటి రమణారావు నిరుపేదల పాలిట దేవుడిగా ఎంతోమందికి సహా సేవకుడిగా నిత్యం ప్రజల్లో ఉంటున్నాడని ఆపదలో ఉన్నవాడికి అన్నగా ఉన్నాడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంతేలుపుల వంశీ,సుద్దాల రాకేష్,సుద్దాల రిషి,కొత్తూరి రాకేష్ ,బొల్లె గంగారాం,సుద్దాల వినయ్, జిలపెల్లి నంపెల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర సమాచార హక్కుచట్టం-2005 కమిషన్

# సభ్యులకు వినతి పత్రం

మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 విజయభాస్కర్వనపర్తి పట్టణానికి రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ సభ్యులు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమాచార హక్కు చట్ట ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించడం కోసం విచ్చేసిన సభ్యులకు పీవీ నరసింహారావు,బోరెడ్డి అయోధ్య రెడ్డి, వైష్ణవి గార్లకి వనపర్తి జిల్లా సమాచార హక్కు చట్టం దరఖాస్తుదారుడు, గజరాజుల తిరుమలేష్, హెూవదేకర్ అభిలాష్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది వనపర్తి జిల్లా కేంద్రం %ఐఎమీా,ఐజూా,వీ=ూా%, వనపర్తి మున్సిపాలిటీ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం కింద అప్పిలేట్ అధికారులకు దరఖాస్తు చేసుకున్న అసంపూర్తి సమాచారం ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు, దరఖాస్తు ఇచ్చిన 30 రోజులు పూర్తి అవుతున్నా కానీ సమాచారం అందడం లేదు సమయాన్ని వృధా చేస్తున్నారు, అసంపూర్తి సమాచారం ఇచ్చి తదితర విషయాలు మా పరిధిలో లేవంటూ సమాధానాలు తెలుపుతున్నారు అన్ని కార్యాలయంలో సమాచారం హక్కు చట్టం పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది



# ప్రమాద రహిత సమాజం కోసం విద్యుత్ అవగాహన సదస్సు

మన సాక్షి గొంతుక న్యూస్/నర్మెట్ట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాల్గవ శనివారం "నో బ్యాగ్ డే" సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం ప్రత్యేక విద్యుత్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలం వేణు అధ్యక్షత వహించారు.విద్యుత్ శాఖ తరఫున టీజీఎన్పిడీసిఎల్ నర్మెట్ట శాఖ పాము సుధాకర్,అసిస్టెంట్ ఇంజనీర్ రాజు,సబ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో విద్యుత్ భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ముఖ్య అతిథిగా లైన్ ఇన్స్పెక్టర్ భూక్య బాలునాయక్ హాజరై విద్యార్థులను స్థానిక విద్యుత్ ఉపకేంద్రం సందర్శన చేయించి,విద్యుత్ తయారీ నుండి వినియోగం వరకు వ్యవస్థ ఎలా పనిచేస్తుందో వివరించారు.విద్యుత్ వినియోగంలో తీసుకోవలసిన జాగ్రత్తలను, ముఖ్యంగా పండుగ సీజన్లో వినాయక మండపాలు,నవరాత్రి ఉత్సవాల సమయంలో పాటించాల్సిన భద్రతా సూచనలను సరళంగా,ఆసక్తికరంగా వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ తరుపున జన్ను స్వామి,కిష్టయ్య,డి.సురేష్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు రాజ్య లక్ష్మి,ఆంజనేయులు, వేణుమాధవ్,శ్రీదేవి,సంధ్యా రాణి సహకారంతో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థులలో శ్రద్ధ,ఆసక్తి,ఉత్సాహాన్ని రేకెత్తించింది.లైన్ ఇన్స్పెక్టర్ బాలు మాట్లాడుతూ,"ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులు మరియు తల్లిదండ్రులలో సమాజంపట్ల బాధ్యత,ప్రమాద నివారణ చైతన్యం,సురక్షిత జీవనశైలి వైపు దారి చూపుతాయి".అలాగే అత్యవసర సమయం లో 1912 టోల్ ఫ్రీ నెంబర్ కోసం సమాచారం ఇవ్వాలి అని తెలిపారు.అలాగే "వినాయక మండపాలలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,విద్యుత్ భద్రతా సూచనలను వివరించే అవకాశం లభించింది" అని అన్నారు.వినాయక చవితి సందర్భంగా తాత్కాలిక మండపాలలో విద్యుత్ వాడకం ఎక్కువగా ఉండే కారణంగా,భద్రతా చర్యలను కచ్చితంగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.




# సిపిఎస్ అంతం ఉద్యోగుల పంతం

మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 విజయ భాస్కర్ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని స్థానిక మానవపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో.. ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. వీరితోపాటు తహసిల్దార్ కార్యాలయంలో, జడ్.పి.హెచ్.ఎస్ మానవపాడు, జల్లాపురం, చెన్నిపాడు మరియు ప్రాథమిక పాఠశాలలో కూడా ఉద్యోగ ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. టీఎస్ సిపిఎస్ ఈ యు గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ద అందాలపాడు ప్రధానోపాధ్యాయుడు పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దు త్వరగా చేయాలని జీవో నెంబర్ 28 ను వెంటనే రద్దుచేసి దాదాపు రెండు లక్షల 50 వేల మంది ఉద్యోగ ఉపాధ్యాయులకు మేలు చేయాలని శనివారం డిమాండ్ చేశారు. 2003 డీఎస్సీ అభ్యర్థులు ఈ సంవత్సరం రిటైర్డ్ కొంతమంది అయ్యారని, వారికి పెన్షన్ కేవలం రూ 4000 నుండి రూ 6000 వరకు మాత్రమే వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఈ సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవ, నరేందర్ రెడ్డి, సరళమ్మ, జయమ్మ, శ్రీధర్ రెడ్డి, నిరంజన్, ప్రవీణ్, నాగరాజు, శంకర్, అరుణ, మహేష్, మేరీ, ఓబులమ్మ, సుబ్రహ్మణ్యేశ్వర్ రెడ్డి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.




# సంపూర్ణ అక్షరాస్యత సాధించాలి

మన సాక్షి గొంతుక న్యూస్/నర్మెట్ట:నవభారత్ సాక్షరతా కార్యక్రమం ఉల్లాస్ లో భాగంగా నర్మెట్ట మండల కేంద్రంలో ఉపాధ్యాయులకు వీవోఏ లకు రిసోర్స్ పర్సన్స్ శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి యం.ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో సంపూర్ణ అక్షరాస్యత సాధన ధ్యేయంగా అందరూ పనిచేయాలని పేర్కొన్నారు..ఈ కార్యక్రమం లో నర్మెట్ట ఎంపిడివో అరవింద్ చౌదరి,టాస్ ఇన్చార్జ్ శంకర్రావు,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నీలం వేణు,రిసోర్స్ పర్సన్స్ పవన్ రాజ్,దామోదర్ పాల్గొన్నారు.



# చౌడారంలో పోక్సో చట్టం గురించి అవగాహన

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:కేజీబీవీ జనగామ (చౌడారం)లో విద్యార్థినులకుజిల్లా న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పోక్సో చట్టం,బాల్య వివాహాలపై అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్ మాట్లాడుతూ లైంగిక దాడి,అసభ్య పదజాలం వాడటం,అనుసరించటం లాంటివి జరిగినప్పుడు పోక్సో చట్టం ద్వారా ఎదుర్కోవాలని వివరించారు.అలాగే బాల్యవివాహ నివారణ చట్టం గురించి కూడా అవగాహన కల్పించారు.పారా లీగల్ వాలెంటీర్స్ శేఖర్,జితేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ దూపం రాణి ఉపాధ్యాయినులు కొట్టె శ్రీలత,జి.స్వప్న,జి.సుచిత,కె.భాగ్యలక్ష్మి,యస్.భాగ్యలక్ష్మి, రజిని,ఎం.శ్రీలత మిగతా ఉపాధ్యాయినుల బృందం 10 వ తరగతి,ఇంటర్ విద్యార్థినులు పాల్గొన్నారు.



# నో బ్యాగ్ డే -బ్యాగులెస్ డే

తిరుమలాయపాలెం ఆగస్టు 23 (మన సాక్షి గొంతుక )నో బ్యాగ్ డే సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలాయపాలెంలో కల్చరల్, లిటరరీ, మోడల్ మేకింగ్, క్లే మోడలింగ్, ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్, స్పెల్ బి క్విజ్ తదితర పోటీలు నిర్వహించబడినాయి. ఈ సందర్భంగా ప్రత్యేకంగా పురాతన వివిధ దేశాల నాణేల ప్రదర్శన కూడా జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు ప్రత్యేక అతిథిగా హాజరై కార్యక్రమాలను తిలకించి, విద్యార్థిని విద్యార్థులను ఉపాధ్యాయులు ఉపాధ్యాయులను అభినందించారు. ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి , అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమాలలో విద్యార్థులందరూ కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు నరేందర్, పెసర ప్రభాకర్ రెడ్డి, కట్ట శ్రీనివాసరావు, శేషఫణి, జేబీసీ ప్రసాద్, శోభన, విజయలక్ష్మి, శ్యామ్ కుమార్, హనుమంతు, హమీద్, జాన్బి, అరుణ తదితరులు పాల్గొన్నారు

# నియోజకవర్గం అభివృద్ధి చేయడమే రాజ్ ఠాకూర్ లక్ష్యం ఎమ్మెల్లే సతీమణి మనాలి ఠాకూర్



మన// సాక్షి //గొంతుక //గోదావరిఖని//కార్పొరేషన్ ఏరియా.శాసనసభ్యులుఎం. ఎస్. రాజ్ ఠాకూర్ సూచనల మేరకు గోదావరిఖని డైలీ మార్కెట్ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి.( టి యు ఎఫ్ ఐ. డి సి)నిధుల ద్వారా రూ.3 కోట్లు వ్యయంతో చేపట్టిన ఈ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ , మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి మరియు కాంగ్రెస్ పార్టీ గోదావరిఖని పట్టణ అధ్యక్షులు తిప్పరపు శ్రీనివాస్, వివిధ నాయకులతో సాహచర్యంలో ప్రత్యక్షంగా పరిశీలించారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ప్రజల అవసరాలు, అభివృద్ధి పనుల నాణ్యతపై మేము నిశితంగా దృష్టి సారిస్తున్నాం. గోదావరిఖని మార్కెట్ ను ఆధునిక వసతులతో అభివృద్ధి చేయడం మా లక్ష్యం" అని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని అభివృద్ధి పనుల పర్యవేక్షణకు తమ సహకారం అందించారు.